అమెరికా తెలుగు సంఘం , అమృత్‌కిరణ్ సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# వాలుజడ

పూర్ణాశ్యామ్. హెచ్.

"ఛీ! ఇక నీతో పెళ్ళిచూపులకీ రాను, వాళ్లకి పిల్ల నచ్చలేదనీ చెప్పను, ఇంటిలో ఒక్కదాన్ని మగ్గుతాగానీ,సంబంధాలు చూడను. విసిగిస్తున్నావు కదరా!

*జడపొడుగు ఉన్న పిల్ల కావాలనీ.ఈ కాలంలో ఎవరూ జడ పొడుగ్గా పెంచుకోట్లేదు అంటే వినిపించుకోవు కదా! ఇక నీ ఖర్మ నేనేంచెయ్యలేను!"*

*అంటూ అమ్మ వంటింట్లోకి,నాన్న భుజంమీద కండువాతీసి నా ముఖం మీదకి దులపడం అన్నీ తలదించుకునే గమనిస్తున్నాను.*



' మరినేను మాత్రం ఏమి చెయ్యను,ఇదంతా ఆ బామ్మ పని.

నాకు బాగా గుర్తు .చిన్నప్పుడు పెద్ద జుట్టు ఉండేదని ఆ జామచెట్టు కింద తలదువ్వుతూ "ఒరే! అనంతూ.నీలాంటి ఒత్తు జుత్తు ఏఆడపిల్లకీ ఉండదురా! చక్కగా గిరజాలు తిరిగిన జుత్తు .ముమ్మూర్తులా మీ తాత గారి పోలిక"అంటూమురిసిపోతూ జడవేసి మరీ పువ్వులు పెట్టేది.

ఒకసారి తిరుపతిలో నాజుత్తు మొక్కు తీయించారని మా మామ్మ ఎంత రాద్ధాంతం చేసిందని

"ఏరా! జుత్తుతీయించాలంటే అదిగో ! ఆ చిట్టి (నా చెల్లెలు) కి తీయించకపోయావా ? నాలుగు వెంట్రుకలేగా ఉన్నాయి. వీడి నిక్షేపంలాంటి నిగనిగలాగే ఒత్తు జుత్తుని తీయిండడానికి నీకెలా మనసొప్పిందిరా ? అంటూ చీదుతూ పమిటి కొంగు నోటికి అడ్డం పెట్టుకొని ఎంత రాద్ధాంతంచేసింది.

'చాలు, చాల్లే! ఊరుకో నలుగురూవిన్నారంటే ఏదో అయిందనుకుంటారు. అయినా జుత్తు పెరిగేదే గానీ తరిగేది కాదుగా " అంటూ రుసరుసా నాన్న బయటకు వెళ్ళిపోవడం అంతాగుర్తే.

అప్పటికి జ్ఞానం వచ్చింది కాబట్టి మామ్మ అమ్మని సాధంచే విధానం తెలిసేది.

"ఏం!ఆడదానివి జుత్తు మరింత అందాన్ని చేకూరుస్తుందనితెలీదా! నిక్షేపం లాంటి నిగనిగలాడే కురులన్నీ తీయించేస్తున్నపుడు ఏం చేస్తున్నావే ! ఇదిగో! ఇలాగే నా ఇష్టాయిష్టాలను నిర్లక్ష్యం చేసి సాధిద్దామనే కదా ! అంటూ భోరున ఏడవడం, "ఛ!ఛ! అవేం మాటలు అత్తయ్యా ! మిమ్మల్ని ఎప్పుడన్నా నిర్లక్ష్యపెట్టానా, ఇంకా

ఒత్తుజుత్తు ఒస్తుందని అలా చేయించాను గానీ "అంటు అమ్మ మామ్మని శాంత పరచడానికి ప్రయత్నిండం నా కంట పడేది!

అదిగో! అదే నాలో జుట్టుకోసం పడ్డ పునాది. ఇంక నాజుత్తు, దానికి తైల సంరక్షణ, తెలిసిన చిట్కాలు పాటించి పోషించడం చూసి మా మామ్మ లక్షణాలన్నీ వచ్చాయని కసురుకునేది మా అమ్మ.

ఎలాగూ పొడుగు జుత్తు పెంచుకోలేం కదా అనిపొడుగు జడ ఉన్న అమ్మాయిని పెళ్ళి చేసుకుందాం కదా అని సరదాపడ్డాను.

ఏదీ! ఈ కాలానికి అనుగుణంగా నాగరికత ప్రపంచంలో, సమయంతో పరుగులు తీయడానికి వీలుగా జుట్టుని మలుచుకున్న అమ్మాయిలే కాని నాకు కావలసిన అమ్మాయి ఒక్కరూ దొరకట్లేదు.

' ఓ ! దీనికే పెద్ద రాద్ధాంతం.నావి పాత చింతకాయ పచ్చడిభావాలనటం... ఛీ...ఛీ...ఏమిటో అనుకుంటూ సోఫాలో జార్లపడ్డాను.

★ ★ ★

ఒకరోజు అలవాటు ప్రకారం కాఫీ తాగుతూ పేపరు తిరగేస్తోండగా వచ్చింది అమ్మ.

"ఇదిగో! సీతానగరం సంబంధం, పిల్ల లక్షణంగాఉంటుందిట పెద్ద జడేనట. ఇంకేం ఢోకా లేదు. మధ్యాహ్నం పెళ్ళి చూపులకి రమ్మన్నారు" అంటూ కప్పుకి చెప్పున్నట్లు చెప్తోంది.

మరి నాతో మాట్లాడ్డం మానేసిచాలా రోజులు అయిందికదా అందుకు.

అనుకున్న సమయానికే పెళ్ళి వారింటికి చేరాము.ఫలహారాలు, ఫార్మాలటీస్ అన్నీ పూర్తయ్యాయి అమ్మాయినితీసుకొచ్చారు. పేరు విమల.

అయినా పేరుతో నాకేం పనిలే అనుకున్నా మనసులో.

అమ్మముందే చెప్పిందో ఏమో !అమ్మాయి జడ ముందుకే వేసుకుంది. అబ్బ!ఎంత పెద్దజడ. నేలనితాకుతోంది. జడలో కనకాంబరాలు. "వెరీగుడ్ వెరీగుడ్!బామ్మా ,నువ్వేగాని బతికుంటే ఎంత మురిసిపోయేదానివే ! మళ్లీ ఒకసారి ఆవిడని తలుచుకోకుండా ఉండలేకపోయాను.

"అమ్మాయికి వంటా వార్పు వచ్చా?" అమ్మ డిపార్టుమెంట్ కి సంబంధించిన ప్రశ్న అడుగుతోంది "మీకు కుట్లు ,అల్లికలు, పెయింటింగ్స్ ఇంట్రెస్టేనా' తన టేస్టుకితగ్గట్టు చెల్లెలి ప్రశ్నలు.

అన్నిటికీ వచ్చునని కళ్ళతోనే నవ్వుతు సమాధానం ఇచ్చింది విమల.

మొత్తానికి తతంగం పూర్తయింది. దారిలోనే చెప్పేశాను. "అమ్మా! నాకు పిల్ల నచ్చింది. ఇక మీదే ఆలస్యం అని".

దానికి ఇంటిల్లిపాదీ ఆనందం ఇంతా అంతాకాదు.

పెరుగులో వడలు, అరిసెలు వద్దన్నా అడిగి అడిగి తినిపిస్తోన్న అమ్మా, అయినదానికీ కానిదానికీ నా సలహా తీసుకునే నాన్నా – ఔను మరి ఇన్నాళ్లకి ఒ.కే. అయిందాయే సంబంధం.

కళ్యాణం వచ్చినా , కక్కొచ్చినా ఆగదన్న సామెత నాలో నిజం అయింది.

పెళ్ళి చూపులకి వెళ్లటం,ముహూర్తం నెలరోజుల్లోనేదొరకడం, పెళ్లి జరిగిపోవడం అన్నీ ఒకేసారి అయినట్టనిపించింది నాకు.

నా అదృష్టానికి నేనే పొంగిపోయాను. హంగామాలూ, పెళ్లి హడావుడులూ అయ్యాయి.

శోభనపు రాత్రి. ఆ రోజు నాలోని ఆనందానికి ఆనకట్టవేయలేకపోతున్నాను.

"జడతో కొట్టకమానను, నిన్నీ వేళ జడతో కొట్టకమానను" అంటూ శ్రీమతి నాట్యం చేస్తూ , జడ ఊపుతూ నన్ను కవ్విస్తున్నట్లు. మత్తెక్కించే జడతో నన్ను బిగి కౌగిలిలో బంధించినట్టు . ఓహ్! ఇంక ఆలస్యం భరించలేకపోతున్నాను.

అమ్మలక్కల ఆర్భాటాలూ, అల్లర్లూ,పూర్తి చేసుకొని పాలగ్లాసుతో గదిలోకి వచ్చింది విమల నా ధర్మపత్ని.

ఏమి అందం, గదిలోకి రాగానే తళుక్కున మెరిసిన ముక్కు పుడకలో రాయి, ఐశ్వర్యారాయ్ సనసిటీలో మిస్ వరల్డ్‌గా ఎన్నికయిన సందర్భం గుర్తు తెప్పించింది నాకు .

తెల్ల చీరలో మత్తెక్కిస్తోన్న విమలని దగ్గిరకు లాక్కొని వీపు మీద నిమిరుతూ కిందికివెళ్ళా.మళ్ళీ నిమిరా . ఇదేమిటీ? చటుక్కునివిమలని వెనక్కి తిప్పాను.

అంతే అవాక్కయ్యాను. చిరాకుపడ్డాను. ఆ చిన్నజడనిచూసి...

నా ప్రాణంఅనుకున్న వస్తువు అది ... ఇక భరించలేకపోయాను. మోసపోయానని తెలుసుకున్నాను. నిజం చెప్పమని బెదిరించాను."అది.... అది ... మావగారు...." అంటూనసుగుతోంది.

"ఛీ ! ఫో అవతలికి రాక్షసీ .నన్ను మోసం చేస్తావా? అంటూ జబ్బ పట్టుకొనినెట్టబోయిన నాకు తలుపు ఎవరో కొడుతున్న శబ్దం విని తీసాను.

ఎదురుగా నాన్నే.

ఇదే అదనుగా గబుక్కున నాన్నని లోపలికి లాగి గడియపెట్టా.

"చూడండి నాన్నా ! ఎంత మోసంచేసిందో, మిమ్మల్నీ ,నన్నూ అందర్నీ.... "ఏదో చెప్పబోతున్న నన్ను ఆపమన్నారు నాన్న. 'అపరా!ఆపు. ఇక చాలు. ఏం జడ పొట్టిదయితే మాత్రం,విమల ,విమలకాదా? లేక పెళ్లయిన తరువాత ప్రమాదవశాత్తు జుట్టు పోయినా, లేక ఊడిపోయినా వదిలేస్తావా? కేవలం జడ పొడుగ్గా ఉంటేనే అమ్మాయిని పెళ్ళి చేసుకుంటాను , అంటే ఏ తల్లి దండ్రులు మాత్రం ఏమి చేయగలర్రా?

నీలాగే జడపొడుగ్గా ఉండాలనో, తెల్లగా ఉండాలనో, బాపూ బొమ్మలా ఉండాలనో, యండమూరి నవల్లోలా అమ్మాయి హుషారు గాఉండాలనో పట్టుబడితే మాత్రం ఈజన్మలోపెళ్లవదరా!

ప్రతి మనిషికీ ఏవో కొన్ని నెగిటివ్ పాయింట్స్ ఉంటాయి. నీకు మాత్రం చేతికి ఆరు వేళ్లు లేవా? అయినా ఈ అమ్మాయి నిన్ను చేసుకోనని అనలేదే ? నీ బొటనవేలు దాచేసి ఆమె మీద వేలెత్తిచూపుతున్నావే ? అది తప్పుకాదా ? అయినా ఇదంతా ఆ అమ్మాయి తప్పుకాదు. నేనే ఆ అమ్మాయిని సవరం పెట్టుకోమని చెప్పింది.

ఇప్పటికే ఈ విషయంతో మమ్మల్ని బాధపెట్టావు. ఇకనైనా సుఖపెడతావని ఇలా చేశాం.

నాకు , మీ అమ్మకి విమల బాగానచ్చింది. అణకువ గలదీ , అందమైనదీ, చదువుకున్నదీ కూడా. మాకందరికీ నచ్చిన మీదటే ఈఅమ్మాయి నీకు సరిజోడనీ నిశ్చయించాం. ఆ తరువాత నీ ఇష్టం". అంటూ తలుపు మూసేసి వెళిపోయారు. అవును , తప్పు లెంచువారుతమ తప్పులెరుగరని నా బొటనవేళ్లురెండేసి ఉన్నాయికదా అని చూసుకుంటోన్న నన్నూ నా చేతుల్నీ ముద్దులతో ముంచెత్తి అనురాగంతో హత్తుకున్ననా భార్య విమలనిచూసి అనిపించింది నేనెంత తప్పు చేశానో .

"నన్నుక్షమించు' విమలా! రియల్లీ అయాంసారీ" మనసులోని మాటలను విమలతో చెప్పాక ఎంతో తృప్తిగా అనిపించింది.

పూర్ణ లక్ష్మీ
కేరాఫ్. హెచ్.ఎమ్. శ్యామలారావు ,
ఆంధ్రాబ్యాంకు ,
గాడౌన్ రోడ్,
నిజామాబాద్ -503 003